ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.07.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు బిమ్‌స్టెక్ సభ్య దేశాల మధ్య మరింత సహకారం అవసరమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు హర్యానా, చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు.

3. ఈరోజు పూరిలో జగన్నాథ రథయాత్ర సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పీవీ సింధు క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది.

-------------------------------

**DOVAL - BIMSTEC**

ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు బిమ్‌స్టెక్ సభ్య దేశాల మధ్య మరింత సన్నిహిత సహకారం అవసరమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 5వ బిమ్‌స్టెక్ జాతీయ భద్రతా అధిపతుల సమావేశంలో దోవల్ మాట్లాడుతూ... బిమ్‌స్టెక్ సభ్య దేశాలు పరస్పర ప్రయోజనాల కోసం చేతులు కలిపి, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని, పరస్పర చర్చల ద్వారా పరిష్కారాలను కనుగొనవలసిన అత్యవసర అవసరం ఉందన్నారు. దాదాపు ఐదు ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఉమ్మడి జిడిపి

కలిగిన హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అత్యంత కీలకమైన, శక్తివంతమైన దేశాలను బిమ్‌స్టెక్ ఒకే వేదికపైకి తెచ్చిందని ఆయన గుర్తుచేశారు.

**Byte - Ajit Doval**

అలాగే, కొత్తగా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడానికి సభ్య దేశాల మధ్య బలమైన సహకారం ఉండాలని చెప్పారు. ఉగ్రవాదం, అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాలు, సైబర్ ముప్పులు, సముద్ర భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో సభ్య దేశాలు ఇప్పటికే సహకారాన్ని ముందుకు తీసుకెళ్లాయని ఆయన చెప్పారు.

**Byte - Ajit Doval**

**NSD**

------------------------------

**PM-HARYANA PUNJAB VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు హర్యానా, చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. హర్యానాలోని జింద్ రైల్వే స్టేషన్ లో జింద్ - సోనిపట్ మధ్య నడిచే దేశంలోని మొట్టమొదటి హైడ్రోజన్ రైలును ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు. జింద్‌లోని ఏకలవ్య స్టేడియంలో సుమారు 14 వేల 700 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేస్తారు. మధ్యాహ్నం ప్రధాని చండీగఢ్ చేరుకుంటారు. అక్కడ ఆరోగ్య సంరక్షణ, విద్య, రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఆరు వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో నిర్మించిన అడ్వాన్స్ డ్ మదర్ అండ్ చైల్డ్ సెంటర్, అడ్వాన్స్ డ్ న్యూరోసైన్సెస్ సెంటర్‌లను మోదీ ప్రారంభిస్తారు. ఆ తర్వాత ప్రధాని జలంధర్ పర్యటిస్తారు. అక్కడ కనెక్టివిటీని బలోపేతం చేయడం, ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడం, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ఐదు వేల 470

కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జలంధర్ కాంట్ తో సహా పునరుద్ధరించిన 75 రైల్వే స్టేషన్లను మోదీ ప్రారంభిస్తారు.

**NSD**

**------------------------------**

**GOYAL-BUSINESS DELEGATION**

వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బెల్జియం దేశంలోని బ్రస్సెల్స్‌లో భారతీయ వ్యాపార ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యారు. ఈ బృందంలో ఫిక్కీ, సీఐఐ, అసోచామ్ ఇతర ప్రాంతీయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతీయ పరిశ్రమలకు కొత్త అవకాశాలను కల్పించడం, భారతీయ వ్యాపారాలకు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను చేకూరుస్తుందనే అంశాలపై తాము చర్చించినట్లు గోయల్ తెలిపారు.

**NSD**

**------------------------------**

**REV. PURI RATH YATRA**

ప్రపంచ ప్రసిద్ధ జగన్నాథ రథయాత్ర ఈరోజు ఒడిశాలోని పూరీలో ప్రారంభం కానుంది. ఈ వార్షిక రథయాత్ర ఉత్సవంలో జగన్నాథుడు, ఆయన తోబుట్టువులు బలభద్రుడు, దేవి సుభద్ర రథాలపై ప్రజలకు దర్శనమిస్తూ.. జగన్నాథుడి పినతల్లి ఇల్లుగా భావించే గుండిచా ఆలయాన్ని సందర్శిస్తారు. ఈ పవిత్ర త్రిమూర్తుల ఊరేగింపును వీక్షించేందుకు దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు పూరీకి తరలివచ్చారు.

**NSD**

**------------------------------**

**PREZ VP PM-JAGANNATH YATRA**

జగన్నాథ రథయాత్ర సందర్భాంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు, భక్తుల ఈ పవిత్ర కలయిక ఒక అసమానమైన, భావోద్వేగ భరితమైన క్షణమని రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. జగన్నాథుని ఆశీస్సులతో ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

ఈ రథయాత్ర విశ్వాసం, భక్తి, సమానత్వం, సామూహిక సామరస్య విలువలను ప్రతిబింబిస్తుందని, అన్ని భేదాలకు అతీతంగా ప్రజలను ఒకచోటికి చేరుస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. రథయాత్రను దేశం కాలాతీత ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ఒక ఉజ్వలమైన వ్యక్తీకరణగా ప్రధానమంత్రి అభివర్ణించారు. రథయాత్రతో ముడిపడి ఉన్న సంప్రదాయాలు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తరాలకు స్ఫూర్తినిచ్చాయని అన్నారు. జగన్నాథుడు అందరికీ ఆరోగ్యం, సంతోషం, శ్రేయస్సును ప్రసాదించాలని ప్రధానమంత్రి ప్రార్థించారు.

**NSD**

**------------------------------**

**US - IRAN STRIKE**

హార్ముజ్ జలసంధిలో నౌకల రక్షణే - లక్ష్యంగా ఇరాన్‌పై దాడులను ప్రారంభించినట్లు అమెరికా తెలిపింది. హార్ముజ్ జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకునే టెహ్రాన్ సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకు, నిన్న ఇరాన్‌పై దాడులను పూర్తి చేసినట్లు అమెరికా పేర్కొంది. ఈ కీలక జలమార్గంపై టెహ్రాన్ పట్టును సడలించేందుకు, అమెరికా సైనిక చర్యను మరింత విస్తరించడంపై అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా వివిధ ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నారు. ఈ రోజు తెల్లవారుజామున టెహ్రాన్‌లో వైమానిక రక్షణ వ్యవస్థలు అప్రమత్తం అయ్యాయి. బహ్రెయిన్ -

కువైట్‌లతో సహా ఈ ప్రాంతంలోని అమెరికా సైనిక లక్ష్యాలపై తాము దాడులు చేశామని ఇరాన్ ప్రకటించిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది.

**NSD**

-------------------------------

**IRCTC WEBSITE**

రైలు టికెట్ బుకింగ్‌ను మరింత సరళంగా, యూజర్ ఫ్రెండ్లీగా మార్చేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ కొత్త బీటా వెబ్ సైట్ ను ప్రారంభించింది. ఈ కొత్త బీటా వెర్షన్‌లో ఐఆర్‌సీటీసీ నాలుగు ముఖ్యమైన మార్పులను చేసింది. ఇందులో అనవసరమైన పాప్-అప్‌లు, ఫ్లాషింగ్ గ్రాఫిక్స్ లేదా ఇతర చికాకు కలిగించే అంశాలు ఉండవు. ప్రయాణికులు అన్ని క్లాస్‌లకు సంబంధించిన సీట్ల లభ్యతను ఒకేసారి చూసుకోవచ్చు. ఇది వేగవంతమైన చెకౌట్ ప్రక్రియను అందిస్తుంది. ఈ వెబ్‌సైట్ ఇకపై ప్రయాణికుల వివరాలను సేవ్ చేసి ఉంచుతుంది, దీనివల్ల ప్రతిసారీ వివరాలు నమోదు చేయాల్సిన అవసరం లేకుండా తదుపరి బుకింగ్‌లు సులభంగా చేసుకోవచ్చు.

**NSD**

-------------------------------

**DAY-BADMINTON**

జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పీవీ సింధు చైనా క్రీడాకారిణి హాన్ యుయ్‌ను వరుస గేమ్‌లలో ఓడించి క్వార్టర్ ఫైనల్‌స్‌లోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ లో సింధు 21-16, 21-14 తేడాతో ఘన విజయం సాధించింది.  మిక్స్ డ్ డబుల్స్ జంట తనీషా క్రాస్టో - ధ్రువ్ కపిల ప్రి-క్వార్టర్ ఫైనల్స్ ఓడిపోయారు.

**NSD**

-------------------------------

**REV. FIFA WORLD CUP**

ఫిఫా వరల్డ్ కప్ ఫుట్‌బాల్‌లో భాగంగా అమెరికాలోని అట్లాంటా స్టేడియంలో జరిగిన రెండో సెమీఫైనల్లో అర్జెంటీనా 2-1 గోల్స్ తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఆదివారం రాత్రి జరిగే ఫైనల్ మ్యాచ్‌లో అర్జెంటీనా, స్పెయిన్‌తో తలపడుతుంది. అర్జెంటీనా 2022లో ఖతార్‌లో జరిగిన ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే.

**NSD**

**------------------------------**

**CRICKET-IND VS ENG**

భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న 3 వన్డే మ్యాచ్ ల పురుషుల క్రికెట్ సిరీస్ లో భాగంగా రెండో వన్డే మ్యాచ్ ఈరోజు కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్ లో జరగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాకు ప్రారంభమవుతుంది.

**NSD**

**------------------------------**

**SHUKLA :: JAIRAJ MP-I**
**16.07.2026**

**REV. PURI RATH YATRA**

World famous Rath Yatra of Lord Jagannath and his 2 siblings - elder brother Lord Balabhadra and younger sister Devi Subhadra will begin today at Puri in Odisha. During the annual festival of Rath Yatra, Lord Jagannath and his two siblings give darshan to the public in the Chariots and visit Gundicha Temple, revered as the maternal aunt's abode of Lord Jagannath. Lakhs of devotees from across the country and abroad have converged to witness the divine procession of the Holy Trinity. Our correspondent has filed this report:

**(V/C- PRAKASH DAS)**

***Jai Jagannath. Jai Jagannath. Jai Jagannath. With the first rays of dawn illuminating the sacred Bada Danda of Puri,***

***an ocean of devotion is enveloping the pilgrim city as Lord Jagannath, Lord Balabhadra, Devi Subhadra and Lord Sudarshan are embarking on their annual sojourn to the Sri Gundicha Temple, revered as the maternal aunt's abode of the sibling deities. Despite heavy rain lashing Puri since early morning, lakhs of devotees are remaining undeterred, patiently and anxiously awaiting the ceremonial Pahandi Bije of the Holy Trinity to their respective chariots. The ceremonial Chhera Pahanra ritual will thereafter be performed by Gajapati Maharaja of Puri Divya Singha Deb atop the three magnificently adorned chariots, Nandighosa, Taladhwaja and Devidalana, before devotees begin pulling them along the Grand Road amid reverberating chants of 'Jai Jagannath'. Elaborate security, crowd management and emergency response arrangements have been put in place, even as authorities remain on high alert in view of the prevailing inclement weather and the India Meteorological Department's issuing a red alert for Puri for this morning under the influence of a low-pressure area over the Bay of Bengal. PRAKASH DASH, AKASHVANI NEWS, BHUBANESWAR.***

**PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0711**

**BS DP-I 16.07.2026**

**PREZ VP PM-JAGANNATH YATRA**

President Droupadi Murmu, Vice President CP Radhakrishnan and Prime Minister Narendra Modi have extended their greetings to people on the sacred occasion of Jagannath Rath Yatra. In a social media post, the President said that it is a popular belief that during the grand procession, Mahaprabhu Shri Jagannath, along with Chakraraj Sudarshan, elder brother Balabhadra and sister Subhadra, comes out to meet the devotees. She said this sacred union of the Lord and the devotees is an unparalleled and deeply emotional moment. The President wished that with the blessings of Mahaprabhu Shri Jagannath, the country and its people continue to be blessed with happiness, peace and prosperity.

The Vice President said, the sacred Rath Yatra reflects the values of faith, devotion, equality and collective harmony, bringing people together beyond all differences. He noted that Rath Yatra is a vibrant celebration of country's rich civilisational ethos and enduring spiritual traditions.

Extending his greetings, Prime Minister Narendra Modi described the Rath Yatra as a radiant expression of country's timeless spiritual and cultural heritage. He said the traditions associated with the Rath Yatra have inspired generations across the country and the world and embody the values of humility, collective participation and selfless service. The Prime Minister prayed that Mahaprabhu Jagannath bless everyone with good health, happiness and prosperity. He also expressed the hope that the Lord would give strength to all in their endeavours and further deepen the spirit of togetherness in society.

**SAKLEN/0957 HRS**

**BS DP-II 16.07.2026**

**DAY-BADMINTON**

Two-time Olympic medalist PV Sindhu produced one of her best performances of the season to outclass world number five Han Yue of China in straight games and storm into the quarterfinals of the Japan Open Super 750 badminton tournament today. PV Sindhu needed just 35 minutes to register a commanding 21-16, 21-14 win over the higher-ranked Chinese shuttler in their second-round contest. With the victory, Sindhu improved her head-to-head record against Han to 8-1. Sindhu is now country's lone survivor in the tournament after the mixed doubles pair of Tanisha Crasto and Dhruv Kapila bowed out in the pre-quarterfinals. The Indian duo fought hard before losing 20-22, 17-21 to top seeds Feng Yan Zhe and Huang Dong Ping of China in their round-of-16 clash in 47 minutes.

**PRATIMA/PTI/1033 HRS**

**SHUKLA MP-II 16.07.2026**

**US - IRAN STRIKE**

US says, it has launched new wave of strikes on Iran aimed at protecting vessels in the Strait of Hormuz. US military said it completed a

second wave of strikes on Iran yesterday that were aimed at degrading Tehran's ability to target vessels in the Strait of Hormuz. President Donald Trump is also weighing options to expand the US military operation to loosen Tehran’s grip on the critical waterway. Air defences were activated in Tehran early this morning and residents were awoken by a loud explosion. It came after Iran claimed it has struck US military targets in the region, including in Bahrain and Kuwait.

US military said it has disabled an empty oil tanker sailing toward Kharg Island, an economic lifeline for Iran. It marks the first vessel disabled since the US naval blockade went back into effect. Iranian foreign ministry spokesperson said Tehran has no plans for negotiations with the US.

President shared on social media that Iran has released an American woman detained since December 2024 and praised Tehran’s gesture of goodwill.

**VISHAL/CNN/BBC/0730**

**BS DP-I**

**16-07-2026**

**GOYAL-BUSINESS DELEGATION**

Commerce and Industry Minister Piyush Goyal interacted with the Indian business delegation comprising members of the Federation of Indian Chambers of Commerce and Industry, Confederation of Indian Industry, ASSOCHAM, and other regional associations in Brussels, Belgium. In a social media post, Mr Goyal said that they discussed about how the India-European Union Free Trade Agreement can open real doors for Indian industry and deliver tangible outcomes for Indian businesses, MSMEs, and people.

**<><><>**

**PRIYA/1042HRS**

**SHUKLA MP-I 16.07.2026**

**IRCTC WEBSITE**

Railway Ministry has launched a new beta version of Indian Railway

Catering and Tourism Corporation (IRCTC) website to make train ticket booking simpler and more user-friendly. The IRCTC has made four major improvements in this new beta version. First, it does not have unnecessary captchas, pop-ups, flashing graphics, or other distracting elements. Second, passengers can view seat availability across all classes. Third, it offers a faster checkout process, significantly reducing the number of steps required to book tickets. And last but not least, the website will now save passengers' details, making repeat bookings easier. The website can be accessed at https://www.irctc.co.in/eticket/. A link to the beta version has also been provided on the homepage of the existing website. The ministry has urged users to provide feedback on its simplified features. The IRCTC website was first launched in 2002 and currently handles an average of around 14.5 lakh ticket bookings per day. There were a lot of complaints regarding its working and features. The beta version will also enable users to provide feedback on further improvements, which can be incorporated in future releases to enhance customer satisfaction.

**PTI/0600**

**BS** **DP-I** **16.07.2026**

**DOVAL - BIMSTEC**

National Security Advisor Ajit Doval has underscored the need for closer cooperation among BIMSTEC member countries to address economic challenges, including disruptions in global supply chains. Speaking at the fifth meeting of the BIMSTEC National Security Chiefs in New Delhi today, Mr. Doval said, disruptions in global supply chains have resulted in economic hardship for all the countries. He said, there is an urgent need for BIMSTEC member countries to collaborate, take decisive actions for the mutual benefit, and find solutions through mutual discussions. Mr Doval highlighted BIMSTEC bring together the most significant and vibrant regions of the Indian Ocean with a combined GDP of nearly five trillion US dollar.

(**Byte - Ajit Doval)**

Mr Doval also highlighted the importance of stronger cooperation among BIMSTEC member countries to address emerging security

challenges and promote regional development. He said, the member nations have significantly advanced cooperation in combating terrorism, transnational organised crime, cyber threats, and maritime security challenges. He added that BIMSTEC countries are poised to combat new and emerging threats together.

(**Byte - Ajit Doval)**

**<><>DIPENDRA/1145**

**REV. FIFA WORLD CUP**

In FIFA World Cup Football, defending champions Argentina defeated England 2-1 in the second semifinal at Atlanta Stadium in USA to set up a title clash against Spain. The first half ended goalless, but Anthony Gordon scored the opening goal for England in the 55th minute. Argentina's Enzo Fernández equalised in the 85th minute, and Lautaro Martínez struck in the 90th minute to complete a dramatic 2-1 comeback victory for Argentina.

Now Argentina will play against Spain in the final **on Sunday night.** Argentina won their World Cup title in Qatar in 2022.

**VISHAL/CB/NET/0548**

**SHUKLA MP-II**

**16.07.2026**

**CRICKET-IND VS ENG**

In Men's Cricket, second One-Day International of 3-match series between India and England will be played at Sophia Gardens, Cardiff today. The match will start at 5:30 PM IST.

Earlier, India defeated hosts England by 6 wickets in first One-Day at Edgbaston in Birmingham on Tuesday.

The third ODI will be played at Lord’s Cricket Ground in London on Sunday.

**PM-HARYANA PUNJAB VISIT**

Prime Minister Narendra Modi will visit Haryana, Chandigarh and Punjab tomorrow. The Prime Minister will flag off India’s first Hydrogen train between Jind and Sonipat at Jind railway station in Haryana. Mr Modi will lay the foundation stone and dedicate to the nation various

development projects worth around 14 thousand 700 crore rupees at Eklavya Stadium in Jind.

Prime Minister will travel to Chandigarh in the afternoon where he will lay the foundation stone and inaugurate various development projects worth over six thousand 600 crore rupees spanning healthcare, education and road infrastructure. Mr Modi will inaugurate the Advanced Mother and Child Centre and the Advanced Neurosciences Centre at Post Graduate Institute of Medical Education and Research (PGIMER), Chandigarh.

The Prime Minister will also visit Jalandhar where he will lay the foundation stone and inaugurate multiple development projects worth over five thousand 470 crore rupees aimed at strengthening connectivity, improving passenger convenience and accelerating economic development in the region. Mr Modi will inaugurate 75 redeveloped railway stations, including Jalandhar Cantt, under the Amrit Bharat Station Scheme.